స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 136 | ఆదివారం, అక్టోబర్ 4, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 136 | SUNDAY, OCTOBAR 4, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## బస్సు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండ

- క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు
- వైద్యసేవలపై ఆరా

2 లో..



## లెజెండరీ దర్శకుడు సింగీతం కన్నుమూత

- వయోభారంతో చెన్నైలో తుది శ్వాస
- తెలుగు, తమిళ, కన్నడలో వెండితెరపై వినూత్న ప్రయోగాలు
- సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం

2 లో..

భారతీయ చలనచిత్ర పరిశ్రమ గర్వించదగిన లెజెండరీ దర్శకుడు, ప్రయోగాల మాంత్రికుడు సింగీతం శ్రీనివాసరావు కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.



## పిల్లల ఆన్‌లైన్ భద్రతకు సమగ్ర కార్యాచరణ

- చైల్డ్ ఆన్‌లైన్ సేఫ్టీ ఫ్రేమ్‌వర్క్ రూపొందించాలి
- ప్రతి ఒక్కరికీ న్యాయం అందడమే లక్ష్యం..
- డబ్బులేక న్యాయం దూరం కావొద్దు
- పిల్లల సైబర్ భద్రతపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచాలి
- న్యాయ సేవల దక్షిణ మండల ప్రాంతీయ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత శాఖలను ఆదేశించారు. తెలంగాణ హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (టీజీఎస్-ఎల్ఎస్ఏ)తో సమన్వయం చేసుకుంటూ చైల్డ్ ఆన్‌లైన్ సేఫ్టీ ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేయాలని సూచించారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నాల్సా) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన దక్షిణ మండల ప్రాంతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. సదస్సుకు హాజరైన వారందరికీ తెలంగాణ రాష్ట్రం తరపున స్వాగతం పలికారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, గాంధీజీ న్యాయవాదిగా ఉంటూనే పేదలు, బలహీన వర్గాల కోసం న్యాయాన్ని ఒక సాధనంగా వినియోగించారని గుర్తుచేశారు. మిగతా 2లో..

## ‘గౌరవెల్లి’ పనులపై మంత్రుల సమీక్ష

- భూసేకరణ, పునరావాసం, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక దృష్టి
- పెండింగ్ సమస్యలను వేగంగా పరిష్కరించాలి
- అధికారులకు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆదేశాలు



హైదరాబాద్, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ప్రాజెక్టు పురోగతిపై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భూసేకరణ, పునరావాసం, పర్యావరణ అనుమతులు, కాలువల నిర్మాణం, సవరించిన అంచనాలు, నీటి నిల్వలు తదితర అంశాలపై చర్చించారు. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2013 నాటికి సుమారు 57 శాతం పనులు పూర్తయ్యాయి. అనంతరం వివిధ పరిపాలనా కారణాలతో భూసేకరణ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించడంతో గణనీయమైన పురోగతి సాధించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. మిగిలిన భూసేకరణను కూడా వేగవంతం చేసి నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రులు సూచించారు.

### ఎకరాకు రూ.17 లక్షల పరిహారం

గౌరవెల్లి రిజర్వాయర్ మిగతా 2లో..

## రూ.36.76 కోట్ల సబ్సిడీతో నూనెగింజల విత్తనాలు

- 1.09 లక్షల ఎకరాలకు పప్పుధాన్యాల విత్తనాల పంపిణీ
- రబీ విత్తన పంపిణీకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రీకారం
- నూనెగింజలు, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం పెంపునకు ప్రత్యేక చర్యలు

హైదరాబాద్, అక్టోబరు 3 (వార్తా వేదిక సూర్య):



రాష్ట్రంలో నూనెగింజలు, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం, ఉత్పత్తిని పెంచడంతోపాటు రైతులకు నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు సచివాలయంలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రబీ 2026-27 సీజన్‌కు సంబంధించిన నూనెగింజలు, పప్పుధాన్యాల విత్తన పంపిణీని ఆయన ప్రారంభించనున్నారు. జాతీయ తినదగిన నూనెలు–నూనెగింజల మిషన్ మిగతా 2లో..



## కామన్ పాస్‌తో ప్రయాణం సులభం

- ప్రజా రవాణా అనుసంధానమే లక్ష్యం
- మెట్రో, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రయాణికుల అభిప్రాయాలు తెలుసుకున్న భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):



నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సు సేవలను అనుసంధానిస్తూ ప్రవేశపెట్టిన కామన్ పాస్ వినియోగాన్ని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. ఇందులో భాగంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులతో నేరుగా మాట్లాడి పాస్ వినియోగం, ప్రయాణ సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్, అధికారులు కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ప్రయాణికులను పలకరించిన ఉప ముఖ్యమంత్రి.. కామన్ పాస్ వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా, మెట్రో నుంచి బస్సుకు మారే సమయంలో సౌకర్యంగా ఉందా, గమ్యస్థానానికి చేరుకోవడం సులభమైందా అని అడిగి తెలుసుకున్నారు. కామన్ పాస్ ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు ప్రయాణికులు డిప్యూటీ సిఎంకి మిగతా 2లో..

## ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిపై కవిత ఆగ్రహం

- రిమ్స్ ఘటన మరువకముందే భూపాలపల్లి ఆసుపత్రిలో సీలింగ్ కూలింది
- ‘ఆపరేషన్ బ్లూ కోడ్’తో ప్రభుత్వ దవాఖానాల పరిస్థితులను ప్రజల ముందుకు తెస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):



రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి అధ్వానంగా మారిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్‌సీయూ)లో సీలింగ్ కూలిన ఘటనపై ఆమె ‘ఎక్స్’ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం కారణంగా ఐదుగురు చిన్నారులు మృతి చెందిన ఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. భూపాలల్లి ఆసుపత్రిలో సీలింగ్ కూలిన సమయంలో వార్డులో చిన్నారులు లేకపోవడంతో మిగతా 2లో..

## పేదల సొంతింటి కలకు తానా ఫౌండేషన్ అండ

- సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో రూ.300 కోట్లతో 5 వేల ఇళ్ల నిర్మాణం
- దసరా రోజున భూమిపూజ : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):



పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి దాతృత్వ సంస్థలు తోడ్పాటు అందించడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని నిరుపేదల కోసం తాన్లా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి తన సొంత నిధులతో సుమారు రూ.300 కోట్ల అంచనా వ్యయంతో 5 వేల ఇళ్లను ఉచితంగా నిర్మించి ఇచ్చేందుకు ముందుకొచ్చారని తెలిపారు. దసరా పండుగ రోజున ఈ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారం గ్రామంలో తాన్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రం, ప్రయోగశాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సందర్శించారు. మిగతా 2లో..



## అంగన్‌వాడీ చిన్నారులకు తొలిముద్ద

- పౌష్టికాహార అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి దోహదం

2 లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 136
ఆదివారం
4 అక్టోబర్, 2026

# పిల్లల ఆన్‌లైన్ భద్రతకు సమగ్ర కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

అదే స్ఫూర్తితో న్యాయ సేవా సంస్థలు పనిచేస్తున్నాయని, డబ్బు లేకపోవడం వల్ల ఎవరికీ న్యాయం దూరం కాకూడదని అన్నారు. పిల్లల సైబర్ భద్రతపై ఈ సదస్సులో చర్చించేందుకు అంశాన్ని ఎంపిక చేసిన నాల్సా, జస్టిస్ విక్రమ్‌నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో పిల్లలు ఎక్కువ సమయం ఆన్‌లైన్‌లో గడుపుతున్నారని, అయితే ఇంటర్నెట్‌లో వారు ఏం చేస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? ఏం చూస్తున్నారు? అనే విషయాలు చాలా మంది తల్లిదండ్రులకు తెలియడం లేదన్నారు. ఇంటర్నెట్, కృత్రిమ మేధస్సు సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చి జీవితాన్ని సులభతరం చేసినప్పటికీ, ఏది నిజం? ఏది అబద్ధం? ఏది సురక్షితం? ఏది ప్రమాదకరం? అన్నది పిల్లలు వెంటనే గుర్తించలేకపోవచ్చని పేర్కొన్నారు. తెలియక చేసే చిన్న పొరపాట్లు కూడా తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చని, వాటి ప్రభావం పిల్లలతో పాటు కుటుంబాలు, సమాజంపైనా ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల నుంచి పిల్లలను ఎలా రక్షించాలి? బాధితులకు న్యాయం ఎలా అందించాలి? అనే అంశాలపై సమగ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

### పిల్లల రక్షణకు పలు వ్యవస్థలు

మహిళలు, పిల్లల రక్షణ తమ ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, భరోసా కేంద్రాలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక న్యాయస్థానాలు, న్యాయ సేవా సంస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే పిల్లలకు సమగ్ర రక్షణ కల్పించగలమన్నారు. భరోసా కేంద్రాల్లో మహిళలు, పిల్లలకు ఒకే చోట పోలీసు సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలి బాలల అనుకూల న్యాయస్థానాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు శాఖలోని మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో షీ-భరోసా సైబర్ ల్యాబ్‌లు పనిచేస్తున్నాయని, సైబర్ భద్రతపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు సైబర్ యాప్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులనే సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్ది తోటి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాధితులకు ఆర్థిక సహాయం అందించడం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం కల్పించడం వరకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. టీజీఎస్-ఎల్ఎస్ఏ, పాఠశాల విద్యాశాఖ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా ఉపాధ్యాయులు పిల్లలకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు 3,000 మందికి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న తెలంగాణ హైకోర్టు, టీజీఎస్-ఎల్ఎస్ఏకు కృతజ్ఞతలు తెలిపారు.



### బాధితుల జీవితాలను నిలబెట్టడమే నిజమైన న్యాయం

న్యాయం అంటే కేవలం నేరస్తుడికి శిక్ష విధించడం మాత్రమే కాదని, బాధితుల జీవితాలను తిరిగి నిలబెట్టి, వారి గౌరవాన్ని పునరుద్ధరించడమని రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా ఒక చిన్నారి కోల్పోయిన బాల్యాన్ని తిరిగి అందించడమే నిజమైన న్యాయమని పేర్కొన్నారు. పిల్లల ఆన్‌లైన్ భద్రతకు రూపొందించే సమగ్ర కార్యాచరణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు, ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియలో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930, బాలల సహాయం కోసం 1098 నంబర్లను ప్రతి చిన్నారి, తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని సీఎం సూచించారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలని, వారు ఇంటర్నెట్‌లో ఏం చేస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? ఎలాంటి విషయాలను చూస్తున్నారు? అన్నది ఆసక్తితో తెలుసుకోవాలని కోరారు. పిల్లలను తప్పుపట్టకుండా, వారికి మద్దతు, మార్గదర్శకత్వం, ప్రేమ అందించాలని సూచించారు. పిల్లల భద్రత కోసం కుటుంబాలు, ప్రభుత్వ శాఖలు, న్యాయ సేవా సంస్థలు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో జరిగే చర్చలు, వెలువడే సిఫారసులు తెలంగాణకే కాకుండా దేశవ్యాప్తంగా పిల్లల ఆన్‌లైన్ భద్రతకు మార్గదర్శకంగా నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.





## పేదల సొంతింటి కలకు తాన్లా ఫౌండేషన్ అండ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి స్వ యంగా రక్తపరీక్ష చేయించుకున్నారు. అనం తరం వైద్యాధికారులు, రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయిస్తే, తాన్లా ఫౌండేషన్ తరఫున ఉదయ్‌కుమార్‌రెడ్డి సొంత నిధులతో ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు ముందుకొచ్చారని తెలిపారు. పేద కుటుంబాలకు కేవలం ఇల్లు మాత్రమే కాకుండా, ఆత్మగౌరవంతో జీవించేందుకు సొంత చిరునామా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ సమన్వయంతో అర్హులైన నిరుపేదలను గుర్తించి, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

### పేదలకు మెరుగైన వైద్యం.. అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాన్సర్ ఆసుపత్రి

నారాయణపురం గ్రామంలో పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు శ్రీ షిరిడి సాయి జనమంగళం ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇటువంటి సంస్థల సేవలు కీలకమని పేర్కొన్నారు.



## అంగన్‌వాడీ చిన్నారులకు 'తొలిముద్ద'

హైదరాబాద్, అక్టోబరు 3 (వార్తా వేదిక సూర్య):

చిన్నారుల ఎదుగుదలకు తొలిదశ నుంచే పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో 'తొలిముద్ద' అల్పాహార పథకాన్ని ప్రారంభించినట్లు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు మంత్రి స్వయంగా అల్పాహారం తినిపించారు. మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం ఎంతో కీలకమని మంత్రి అన్నారు. ఉదయం అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. అక్టోబరు 1 నుంచి నాగర్‌కర్నూల్ సహా రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో తొలిదశలో 'తొలిముద్ద' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పౌష్టికాహారంతో పాటు ప్రీ-స్కూల్ విద్యను అందించడం ద్వారా చిన్నారుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జూపల్లి తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహకరించాలని సూచించారు.

### ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరం

అంగన్‌వాడీ కేంద్రాల్లో 'తొలిముద్ద' కార్యక్రమం సక్రమంగా అమలయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కామన్ పాస్‌తో సులభ ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. మెట్రోలో ప్రయాణించిన తర్వాత గమ్యస్థా నానికి చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండటం వల్ల సమ యం ఆదా అవుతోందన్నారు. మరో టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేకపోవడం సౌక ర్యంగా ఉందని, మెట్రో నుంచి దిగిన తర్వాత ఏ బస్సు ఎక్కాలి, ఏ మార్గంలో వెళ్లాలనే అయోమయం కూడా తగ్గిందని వివ రించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి టీజీఎస్‌ఆర్టీసీ బస్సులో సచివాలయం వరకు ప్రయాణించారు. బస్సులోనూ ప్రయా ణికులతో మాట్లాడి కామన్ పాస్ వినియోగం, మెట్రో–బస్సు అనుసంధానం, ప్రయాణ సౌక ర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకు న్నారు.

### ప్రయాణికులకు ఉపయోగకరం: భట్టి

ఆర్టీసీ–మెట్రో కామన్ పాస్ విధానం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉం టుందని భట్టి విక్రమార్క అన్నారు. ఒకే పాస్ తో మెట్రో, ఆర్టీసీ బస్సులను విని యోగించుకునే అవకాశం ఉండటంతో గమ్యస్థానాలకు చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందు లు, అయో మయం తగ్గుతాయని తెలిపారు. మెట్రోలో ప్రయాణిస్తున్న మహిళలు, ఇతర ప్రయాణికులతో మాట్లాడగా ఈ విధా నం సౌకర్యవంతంగా ఉందని చెప్పినట్లు పేర్కొన్నారు. మెట్రో నుంచి దిగిన తర్వాత ఇళ్లు, కార్యాలయాలు, ఇతర గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండటం వల్ల ప్రయాణం సులభతరమవు తుందని చెప్పారు. ప్రజా రవాణాలోని వివిధ మార్గాలను అనుసంధానించి సులభమైన ప్రయాణ అనుభూతిని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో ఆటో లు, ఊబర్ వంటి ఇతర రవాణా సేవలను కూడా అనుసం ధానించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. కా మన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజా రవాణాను బలోపేతం చేస్తాం: పొన్నం

హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే లక్ష్యంతో కామన్ పాస్‌ను ప్రవేశపెట్టామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపా రు. ఒకే పాస్‌తో ఆర్టీసీ, మెట్రో సేవలను వినియోగించుకో వడం ద్వారా ప్రయాణికులకు సమయం, శ్రమతో పాటు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ప్రజా రవాణాను బలోపేతం చేయడం కీలకమని పేర్కొన్నారు. ప్రజలను వ్యక్తిగత వాహనాల నుంచి ప్రజా రవాణా వైపు మళ్లించేందుకు ఆర్టీసీ, మెట్రో సేవలను సమన్వయంతో అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణ భారాన్ని తగ్గించేందుకు డైలీ, మంత్లీ పాస్‌లతో పాటు కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. ప్రయాణికుల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సేవలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్–మెట్రో) ఎన్.వి.ఎస్.రెడ్డి, మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, మెట్రో అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి.అజిత్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.36.76 కోట్ల సబ్సిడీతో నూనెగింజల విత్తనాలు

(మొదటి పేజీ తరువాయి)

(ఎన్ఎంఈఓ-ఓఎస్) కింద రబీ సీజన్‌లో 29,375 క్వింటాళ్ల నూనెగింజల విత్తనాలను 52,425 ఎకరాలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం రూ.36.76 కోట్ల సబ్సిడీ అందించనున్నారు. వేరుశనగ, కుసుమ, పొద్దుతిరుగుడు, నువ్వుల పంటలకు ధ్రువీకరించిన విత్తనాలను రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. నూనెగింజల సాగులో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించేందుకు 1,200 ఎకరాల్లో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వీటి ద్వారా మెరుగైన సాగు విధానాలు, అధిక దిగుబడుల సాధనపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్ (ఎంఏఎన్‌పీ) కింద రబీ 2026-27లో 29,008 క్వింటాళ్ల విత్తనాలను సుమారు 1.09 లక్షల ఎకరాలకు పంపిణీ చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. శనగ, మినుము, పెసర పంటలకు సబ్సిడీపై విత్తనాలను అందించనున్నారు. నూనెగింజలు, పప్పుధాన్యాల దేశీయ ఉత్పత్తిని పెంచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం ద్వారా ఆత్మనిర్భరత సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావడం, సాగు ఉత్పాదకతను పెంచడం, ఆదాయాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా వ్యవసాయ శాఖ సమగ్ర కార్యాచరణను అమలు చేస్తోందని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిపై కవిత ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

పెను ప్రమాదం తప్పిందని కవిత పేర్కొన్నారు. లేదంటే మరికొంతమంది పసికందులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లే ప్రజల ప్రాణాలకు భరోసా లేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, రోగులకు కనీస సౌకర్యాలు, మందులు అందుబాటులో లేని పరిస్థితులు ఉన్నాయని కవిత ఆరోపించారు. పడకలు లేక వీల్‌చైర్లలోనే చికిత్స అందించాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువస్తామని తెలిపారు.

### 'ఆపరేషన్ బ్లూ కోడ్'తో ఆసుపత్రుల పరిశీలన

ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పరిస్థితులను వెలుగులోకి తెచ్చేందుకు 'ఆపరేషన్ బ్లూ కోడ్' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు కవిత ప్రకటించారు. తెలంగాణ రక్షణ సేన నాయకులు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి, అక్కడి సౌకర్యాలు, వైద్య సేవలు, నిర్వహణ తీరును పరిశీలిస్తారని వెల్లడించారు. ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను ప్రజల ముందుంచుతామని తెలిపారు.

### బస్సు ప్రమాద మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రైవేటు బస్సు బోల్తా పడి పలువురు మృతి చెందిన ఘటనపై కూడా కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## బస్సు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండ

హైదరాబాద్, అక్టోబరు 3 (వార్తా వేదిక సూర్య):

అనంతగిరి కొండల దిగువ ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శించారు. వికారాబాద్ జిల్లా ధారూరు మండలం కెరెల్లి గ్రామ శివారులో శనివారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, 43 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్, క్యాసారం గ్రామాలకు చెందిన 51 మంది చింతకుంట గ్రామానికి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ప్రైవేటు బస్సులో బయలుదేరారు. ఉదయం సుమారు 10.50 గంటల సమయంలో అనంతగిరి కొండల దిగువ రహదారిలోని మలుపు వద్ద బస్సు అదుపుతప్పి కుడివైపునకు బోల్తా పడింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన వారిని శంకర్‌పల్లికి చెందిన రాజేంద్ర ప్రమేళ్ల, క్యాసారానికి చెందిన అట్లి యాదమ్మ, మాల పద్మమ్మ, అట్లి పద్మమ్మగా గుర్తించారు. గాయపడిన 43 మందిని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారిలో 25 మందిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు పంపించారు. మిగిలిన 18 మందిలో 10 మంది వైద్యుల పర్యవేక్షణలో ఉండగా, ఎనిమిది మందిని బంధువుల అభ్యర్థన మేరకు డిశ్చార్జి చేశారు. ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు, వారికి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. క్షతగాత్రుల పరిస్థితిని తెలుసుకుని, చికిత్సకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రాథమికంగా అతివేగం, ప్రమాదకర మలుపు కారణమై ఉండవచ్చని భావిస్తున్నప్పటికీ, పూర్తి వివరాలు ధ్రువీకరించాల్సి ఉంది.

## లెజెండరీ దర్శకుడు సింగీతం కన్నుమూత

హైదరాబాద్, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):

భారతీయ చలనచిత్ర పరిశ్రమ గర్వించదగిన లెజెండరీ దర్శకుడు, ప్రయోగాల మాంత్రికుడు సింగీతం శ్రీనివాసరావు కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాదం అలుముకుంది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు, నివాళులు అర్పించేందుకు పలువురు ప్రముఖులు చెన్నైలోని ఆయన నివాసానికి తరలివెళ్తున్నారు. సింగీతం శ్రీనివాసరావు కేవలం ఓ దర్శకుడిగా మాత్రమే కాకుండా, భారతీయ సినిమా దిశను మార్చిన దర్శకుడిగా చిరస్మరణీయుడిగా నిలిచిపోయారు. కేవలం వాణిజ్య చిత్రాలకే పరిమితం కాకుండా, ఎవరూ ఊహించని విభిన్న కథాంశాలతో ఆయన సృష్టించిన సినిమాలు భారతీయ సినిమా చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయి. తెలుగు తెరపై టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెచ్చిన ఆదిత్య 369, అప్పట్లో జానపద చిత్రాలకు సరికొత్త జీవం పోసిన భైరవ ద్వీపం, ఒక్క డైలాగ్ కూడా లేకుండా తెరకెక్కించిన మ్యూజికల్ మూకీ చిత్రం 'పుష్పక విమానం' ఆయన అసామాన్య ప్రతిభకు నిలువెత్తు సాక్ష్యాలు. తన జీవితాంతం సినిమా కథలకే అంకితమైన సింగీతం శ్రీనివాసరావు, తన చివరి క్షణం వరకు కథలు చెప్పాలనే తపనను వీడలేదు. తన 94వ ఏట కూడా ఏమాత్రం తగ్గని ఉత్సాహం, సృజనాత్మక స్ఫూర్తితో డైరెక్టర్ నాగ్ అశ్విన్ నిర్మాతగా స్వప్న సినిమా బ్యానర్‌పై సింగ్ గీతం అనే మ్యూజికల్ ఫాంటసీ చిత్రాన్ని డైరెక్ట్ చేసి యువ దర్శకులకు సైతం ఆదర్శంగా నిలిచారు. దర్శకుడిగా, స్క్రీన్‌ప్లే రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగానూ సింగీతం తన సత్తా చాటుకున్నారు. డాక్టర్ రాజ్‌కుమార్, లోకనాయకుడు కమల్ హాసన్ వంటి దిగ్గజ నటులతో ఆయన చేసిన కాంబినేషన్లు బాక్సాఫీస్ వద్ద సంచలనాలే సృష్టించాయి. చారిత్రాత్మక చిత్రం 'మాయాబజార్'కు కేవీ రెడ్డి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించి, దశాబ్దాల పాటు తెలుగు సినిమా కీర్తిని సింగీతం శ్రీనివాసరావు విశ్వవ్యాప్తం చేశానరడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

## గౌరవెల్లి ప్రాజెక్టు పనులపై మంత్రుల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.17 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని మంత్రులు ఆదేశించారు. వివాహిత కుమార్తెలకు పునరావాస ప్రయోజనాలు కల్పించడం, పాత, కొత్త ముంపు ప్రాంతాల పరిధిలోని కుటుంబాలకు సంబంధించిన అంశాలపైనా సమావేశంలో సమీక్షించారు.

### కాలువల పనులకు ఆటంకాలు లేకుండా చూడాలి

గౌరవెల్లి కాలువల భూసేకరణ పురోగతిని కూడా మంత్రులు సమీక్షించారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయగా, లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, కాలువల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రులు స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించి తాజా పర్యావరణ అనుమతులు పొందే అంశంపై సమావేశంలో చర్చించారు. కేంద్ర సంస్థల మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అనుమతుల కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నట్లు వివరించారు. అవసరమైన పర్యావరణ, ఇతర ప్రభుత్వ అనుమతులు లభించిన వెంటనే రిజర్వాయర్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.

### సవరించిన అంచనాల సమర్పణ

భూసేకరణ, పునరావాసం, ధరల పెరుగుదల తదితర కారణాలతో గౌరవెల్లి రిజర్వాయర్, కాలువలకు సంబంధించిన సవరించిన అంచనాలను ప్రభుత్వానికి సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన పనులకు పరిపాలనా అనుమతులు పొందిన అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు సమావేశంలో తెలిపారు. ఎంఎంఆర్ ప్యాకేజీ-3 పనులకు సంబంధించిన సవరించిన అంచనాలు, అదనపు నిర్మాణాల ప్రతిపాదనలు, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలన్నింటినీ నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని మంత్రులు సూచించారు. భూసేకరణ, పునరావాసం, అనుమతుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటూ, నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేసేలా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, భూసేకరణ, పునరావాస కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్‌సీ జనరల్ రమేష్‌బాబు, ఈఎన్‌సీ ఓ అండ్ ఎం మధుసూదన్‌రావు, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## రిఫ్రిజిరేషన్ ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామచందర్ రాజు

### రెండేళ్ల పాటు నూతన కమిటీ బాధ్యతలు

హైదరాబాద్, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ ట్రేడర్స్ అసోసియేషన్ (రాటా) నూతన అధ్యక్షుడిగా రామచందర్ రాజు ఎన్నికయ్యారు. సోమాజిగూడలోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన నియమ నిబంధనల పత్రాన్ని ఆవిష్కరించారు. ఏసీ రంగంలో చిన్న వ్యాపారుల నుంచి భారీ పరిశ్రమలకు సేవలందించే సంస్థల వరకు అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే రాటా ప్రధాన ఉద్దేశమని రామచందర్ రాజు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు, అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యాపారులు, వినియోగదారుల మధ్య సత్సంబంధాలు పెంపొందిస్తూ, సమస్యలు తలెత్తినప్పుడు చర్చల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రెండేళ్ల పాటు కొనసాగనున్న నూతన కమిటీలో ఉపాధ్యక్షుడిగా పాండురంగ ప్రభువు, కార్యదర్శిగా తరుణ్ సెబాస్టియన్ వ్యవహరించనున్నారు.



రంగారెడ్డి



## గడిపెల్లి శ్రీనివాస్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ -03 ( వార్త వేదిక సూర్య )

మంథని పట్టణంలోనీ మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన గడిపెల్లి శ్రీనివాస్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభినందించారు. రెండు రోజుల క్రితం జరిగిన మైత్రీ ఆటో యూనియన్ ఎన్నికల్లో శ్రీనివాస్ విజయం సాధించారు. ఈక్రమంలో శనివారం పట్టణంలోని రాజగృహాలో శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఆటో డ్రైవర్‌ల సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, యూనియన్‌కు అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ రాజు గౌడ్, నాయకులు గోబ్బరి వంశీ, గట్టయ్య, శంకర్ గౌడ్, అటో డ్రైవర్ లు రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

**-5న భువనగిరిలో సీపీఐ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా**

ఆలేరు, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులకు రోజుకు 16 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని, వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు భువనగిరి పట్టణంలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు తప్పనిసరిగా పాల్గొనాలని, ప్రతి మండలం నుంచి 20 మంది చొప్పున కార్యకర్తలను తరలించాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చౌడబోయిన కనకయ్య, మండల కార్యదర్శి మాదర్ జానమ్మ, ప్రవీణ్, రవి, రాజు, ఆంజనేయులు, పరశురాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## SIR పేరుతో ఓటర్ల తొలగింపును ఆపాలి

**- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: బేజాడి కుమార్**

ఆలేరు, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):



రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ాx= (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగించారని, దాదాపు 13 కోట్ల ఓట్ల తొలగింపుపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని బేజాడి కుమార్ అన్నారు. దీనివల్ల అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషన్ కలిసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు ప్రజాస్వామ్య వ్యవస్థపై అనుమానాలకు తావిస్తున్నాయని ఆయన అన్నారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన అధికార వ్యవస్థలు, ఎన్నికల కమిషన్ తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య మనుగడను, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# విద్యార్థుల సమాధాన పత్రాలకు బాహ్య మూల్యాంకనం



ఎంఈఓ దాసరి లక్ష్మి

మంథని, అక్టోబర్-03: ( వార్త వేదిక సూర్య )

పరీక్షల సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఎస్ఏ-1, ఎస్ఏ-2 పరీక్షలకు సంబంధించి బాహ్య మూల్యాంకన విధానాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన తొమ్మిది జిల్లాల్లో ఆరో తరగతికి, అన్ని జిల్లాల్లో తొమ్మిదో తరగతికి బాహ్య మూల్యాంకనం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో మంథని మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థుల ఎస్ఏ-1 గణిత సమాధాన పత్రాల బాహ్య మూల్యాంకన ప్రక్రియను శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఎంఈఓ దాసరి లక్ష్మి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, చీఫ్ ఎగ్జామినర్ (సీఈ) గీట్ల భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో మూల్యాంకన శిబిరం నిర్వహించారు. ఈ బాహ్య మూల్యాంకనంలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఎల్. శ్రీనివాస్, గుంజపడుగ ఉన్నత పాఠశాల నుంచి స్వామి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఎస్. శ్రీనివాస్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి సీహెచ్. శ్రీనివాస్, బి. విజయ్‌కుమార్ తదితరులు సమాధాన పత్రాలను మూల్యాంకనం చేశారు. బాహ్య మూల్యాంకనంతో విద్యార్థుల ప్రతిభను మరింత నిష్పక్షపాతంగా అంచనా వేయడంతో పాటు, పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తించి, అవసరమైన విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు.

## "కెకె కమిటీ" అంటే "కాలయాపన కమిటీ" కాకూడదు.!

**పాలిటెక్నిక్ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలి.**

**పాలిటెక్నిక్ జెఏసి రాష్ట్ర చైర్మన్, డిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు ఎరవెల్లి జగన్ విజ్ఞప్తి**

కూకట్‌పల్లి, అక్టోబర్ 03 (వార్త వేదిక సూర్య) :




పాలిటెక్నిక్ వ్యవస్థను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ పరిధిలోకి చేర్చి శక్తి శాఖలో విలీనం చేయడానికై ప్రభుత్వం జారీచేసిన జీవో 97 రద్దు చేయాలని వీరోచితంగా పోరాడిన పాలిటెక్నిక్ వ్యవస్థ భాగస్వాములతో నెలరోజుల కాలవ్యవధిలో మూడుసార్లు చర్చలు జరిపిన కే కేశవరావు నేతృత్వంలోని హైలెవల్ కమిటీ ప్రభుత్వానికి రిపోర్టు సమర్పించి రెండు వారాలు పూర్తవుతున్నా నేటికీ సవరణ జీవో జారీ కాలేదని, కనీసం ప్రభుత్వం నుండి గానీ సంబంధిత అధికారుల నుండి గానీ హై లెవల్ కమిటీ సభ్యుల నుండి గానీ పాలిటెక్నిక్ వ్యవస్థకు సంబంధించి మరలా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదని తెలంగాణ పాలిటెక్నిక్ జెఏసి రాష్ట్ర ఛైర్మన్, డిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు ఎరవెల్లి జగన్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ ఇకనైనా పాలిటెక్నిక్ వ్యవస్థ భవిష్యత్ సంబంధిత విషయం పట్ల ప్రభుత్వం స్పందించి అధికారికంగా స్పష్టమైన ప్రకటనను విడుదల చేయాలని కోరారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే అపవాదు రాకుండా చూడాలని, హై లెవల్ కమిటీ సమర్పించిన రిపోర్టును పాలిటెక్నిక్ వ్యవస్థ భాగస్వాములకు, రాష్ట్ర ప్రజలకు బహిర్గతం చేయాలని ఎరవెల్లి జగన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# అడ్వకేట్ హుస్సేన్‌కు ఘన సన్మానం



## అభినందించిన టిపిసిసి అధ్యక్షులు బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 03 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా వక్ఫ్ పరిరక్షణ, సమన్వయ కమిటీ సభ్యుడిగా అడ్వకేట్ హుస్సేన్ నియమితులైన సందర్భంగా, కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో అభినందన, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై, అడ్వకేట్ హుస్సేన్‌ను ఘనంగా సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సంబంధిత అంశాల సమన్వయంలో అడ్వకేట్ హుస్సేన్ తన బాధ్యతలను చట్టపరమైన పరిధిలో నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఆయనకు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి పేరు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు, మసీదు ముస్లిం కమిటీల ప్రతినిధులు, న్యాయవాదులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని అడ్వకేట్ హుస్సేన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అడ్వకేట్ హుస్సేన్ మాట్లాడుతూ, తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, న్యాయవాదులు, కమ్యూనిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చట్టపరమైన పరిధిలో నిజాయితీగా, అంకితభావంతో, పారదర్శకంగా నిర్వహిస్తానని తెలిపారు. అడ్వకేట్ హుస్సేన్‌కు నూతన బాధ్యతల్లో విజయం చేకూరాలని కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు ఆకాంక్షించారు.



## పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ**

ఆలేరు, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):

పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆలేరులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు నిద్రిస్తున్న సమయంలోనే పారిశుద్ధ్య కార్మికులు విధుల్లోకి దిగి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు. వారి సేవలు లేకుండా ప్రజారోగ్య వ్యవస్థ ముందుకు సాగదన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులను అప్పట్లో ప్రశంసించిన పాలకులు, ప్రస్తుతం వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలతో పనిచేయాల్సి రావడం అన్యాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురయ్యే కార్మికులకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు రక్షణ పరికరాలు, ఆరోగ్య భద్రత, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హెచ్చరించారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కందుల రామన్ మాదిగ, రాజాపేట మండల అధ్యక్షుడు దగ్గుల విష్ణు మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు అందే సుధాకర్, మండల నాయకుడు రాంచర్ల సిద్ధులు, బోడ నరేష్, కందుల మధు, వంగపల్లి శ్రీకాంత్, గౌతమ్ రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**రాజేంద్రనగర్‌లో నేడు జయంతి కార్యక్రమం**

**పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 03 ( వార్త వేదిక సూర్య )



చేవెళ్ల ముద్దుబిడ్డ, రంగారెడ్డి జిల్లాకు వెన్నెముకగా నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంశాఖ, విద్యాశాఖ మంత్రి కీర్తిశేషులు పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. రాజేం ద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐ.బి. ఫంక్షన్ హాల్ సమీపంలోని డైరీ ఫారమ్ వద్ద అక్టోబర్ 4న ఉదయం 10 గంటలకు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఇంద్రారెడ్డి అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిల్స్ అధ్యక్షుడు కోలన్ సుభాష్ రెడ్డి కోరారు.

## అంగన్వాడీ టీచర్ల సేవలకు ఘన సన్మానం

**- సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమం**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :





ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్ క మిలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్ల సేవలను గుర్తించి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, మహిళలకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. సమాజంలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్, జిల్లా ఐటీ సెల్ ప్రతినిధి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రావుల భాస్కర్, నవారు మురళీధర్ రెడ్డి, సంతోష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, రమేష్ రెడ్డి, కురుమయ్య, రాజస్వామి, రాంబాబు, కిషన్ నాయక్, వెంకటరమణ పాల్గొన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి, అంజమ్మ, నాగమణి, లత, ప్రభావతి, అండాలు తదితరులు పాల్గొని అంగన్వాడీ టీచర్లను సన్మానించారు. అంగన్వాడీ టీచర్లు, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్‌గా ఒకటో వార్డు అభివృద్ధే లక్ష్యం

**-- కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్**

ఆలేరు, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డును పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దడమే తన ధ్యేయమని వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ తెలిపారు. వార్డు పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం నుంచి దొంతిరి ఫంక్షన్ హాల్ వరకు రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన మట్టి, ఇసుకను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేసి తొలగించారు. చేపట్టిన పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రహదారిపై మట్టి, ఇసుక పేరుకుపోవడంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉండటంతో ముందస్తు చర్యల్లో భాగంగా వాటిని తొలగించినట్లు పేర్కొన్నారు. వార్డులో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 136
ఆదివారం 04 అక్టోబర్ 2026



## శంషాబాద్ సర్కిల్‌లో రూ.2.88 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- కొత్తగూడ, కొత్వాల్‌గూడ, సంఘీగూడ ప్రాంతాల్లో వరద నీటి కాలువ నిర్మాణ పనులు ప్రారంభం**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో రూ.2.88 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. శంషాబాద్ సర్కిల్‌లోని 118, 119 వార్డుల పరిధిలో నూతనంగా నిర్మించనున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. వార్డు 118 పరిధిలో రాఘవేంద్ర హోటల్ నుంచి సంఘీగూడ జంక్షన్ వరకు, వార్డు 119 పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు నుంచి కొత్వాల్‌గూడలోని ప్లాట్ నంబర్ 114 వరకు వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

వర్షాకాలంలో వరద నీటి ముంపుతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కోమల్ జనని హాస్పిటల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**- వీల్ చైర్లు 30 హెల్మెట్లు100 పంపిణీ**




సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య అక్టోబర్ 3 :

సంగారెడ్డిలోని కోమల్ జనని హాస్పిటల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ కోమల్ జిత్ రాకేష్, ఆధ్వర్యంలో వికలాంగులకు 30 వీల్‌చైర్లు, యువతకు 100 హెల్మెట్లను అందజేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రారంభమై సంవత్సర కాలంలో అందించిన వైద్య సేవలను గుర్తుచేసుకుంటూ యాజమాన్యం, సిబ్బంది, వైద్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి. డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్ మధు గౌడ్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యువత, స్థానికులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రారంభం

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి అక్టోబర్ 3:





సంగారెడ్డి పటణంలో వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఒకేషనల్ ట్రైనింగ్ విభాగాలను మంత్రి పరిశీలించి, అందిస్తున్న కోర్సులు, శిక్షణ వివరాలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఐటీఐలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. నర్సింగ్ విద్యార్థులకు దేశ, విదేశాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని, జర్మన్, జపనీస్ భాషల్లో ప్రభుత్వం శిక్షణ అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యం, భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఆధునిక సౌకర్యాలతో ఒకేషనల్ కళాశాలను ఏర్పాటు చేసిన చైర్మన్ సూర్య కిరణ్, ప్రిన్సిపాల్ లక్ష్మణ్ యాజమాన్యాన్ని దామోదర్ రాజనర్సింహ అభినందించారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్మికులకు జీహెచ్ఎంసీ వేతనాలు అమలు చేయాలి

**- తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వేతనాలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కోశాధికారి వి. హరినాథ్ రావుతో కలిసి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య, పారిశుధ్య విభాగం అదనపు కమిషనర్ జి. వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు జీహెచ్ఎంసీ వేతనాలు అమలు చేసేలా సర్క్యులర్ విడుదలైన విషయాన్ని వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మున్సిపల్ కార్మికులకు కూడా అదే విధంగా జీహెచ్ఎంసీ వేతనాలు అమలు చేయాలని కోరారు. వినతిపై స్పందించిన అదనపు కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, కమిషనర్‌తో మాట్లాడి జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న సర్క్యులర్ ప్రకారం ఈ నెల నుంచే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్మికులకు వేతనాలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకుడు ప్రకాష్ పాల్గొన్నారు.

# మహా వైద్య శిబిరం



ఆలేరు, అక్టోబర్ 3 ( వార్త వేదిక సూర్య):

ఆలేరు మండలం కొల్లూరు గ్రామపంచాయతీ ఆవరణలో మెడిసిటీ ఆసుపత్రి సహకారంతో మహా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జనగామ సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గాజుల దశరథ్, గ్రామ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో, వైద్య శిబిర నిర్వాహకులు గ్యాదపాక మల్లేష్, గాజుల వెంకటేష్ యాదవ్ సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రటరీ, పీఏసీఎస్ చైర్మన్ జనగామ ఉపేందర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పారునంది భాస్కర్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు, ఆలేరు చేనేత సంఘం అధ్యక్షులు దాసి శంకర్, ఆలేరు రెండో వార్డు కౌన్సిలర్ మార్క్, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, శరజీపేట పీహెచ్‌సీ సీహెచ్ఓ సత్తమ్మ తదితరులు హాజరయ్యారు. అలాగే ఆలేరు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గ్యాదపాక దీప, కొల్లూరు మాజీ సర్పంచ్ గాజుల నరసయ్య యాదవ్, పిల్లలమర్రి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు యాదవ్, ఆలేరు రాఘవ సేవా సంస్థ అధ్యక్షులు మహేష్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు శివరాత్రి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దారా బాలస్వామి, కొల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గ్యాదపాక సునీత తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరానికి కొల్లూరు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామస్థులకు వైద్య సేవలు అందించేందుకు సహకరించిన మెడిసిటీ ఆసుపత్రి సిబ్బందికి, నిర్వాహకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ ప్రజల సహకారంతో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.

# హస్తాల వీరభద్ర స్వామి ఆలయ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు





**-అక్రమ నిర్మాణాలను తొలగించి ఆలయ ఆస్తులను పరిరక్షించాలి**

**- పోలీస్ కమిషనర్‌కు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :

ఉప్పరిపల్లి గ్రామ పరిధిలోని చింతల్‌మెట్‌లో ఉన్న హస్తాల వీరభద్ర స్వామి ఆలయానికి సంబంధించిన సుమారు 4 ఎకరాల భూమి ఆక్రమణకు గురవుతోందని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పాటు, ఆలయ పుష్కరిణి మధ్యలో గోడ నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ విషయాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్‌తో కలిసి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆలయ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఆలయానికి సంబంధించిన భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం, పవిత్రమైన పుష్కరిణి ప్రాంతంలో గోడ నిర్మించడం పట్ల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయ ఆస్తులను కాపాడేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌తో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడి, ఆలయ భూములపై సమగ్ర విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాలను తొలగించి, ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్న భూములను ఆలయానికి తిరిగి అప్పగించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలకు సంబంధించిన భూములు, పుష్కరిణులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఆలయ ఆస్తుల పరిరక్షణ కోసం అధికారులు తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. హస్తాల వీరభద్ర స్వామి ఆలయాన్ని కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్తామని, ఆలయ పూజా కార్యక్రమాలు, పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ భూముల పరిరక్షణ కోసం యువత, స్థానిక ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా నాయకులు వై. సుధీర్, కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, దీపక్ యాదవ్, కిట్టు గౌడ్, వంశీ యాదవ్, సులిగి వెంకటేష్, అమర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సందీప్ గౌడ్, రమణ రాజు గౌడ్, నర్సింగ్, మహేందర్ గౌడ్, సిద్ధేశ్వర్, శ్రీకాంత్ రెడ్డి, ఉదయ్ కుమార్, సందీప్ ముదిరాజ్, బాబురావు, విటల్, శ్రీను, రాజు, ఉమేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు, కార్యకర్తలు, బజరంగ్ దళ్ నాయకులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధుల్లో ఉన్న ఉద్యోగులపై దాడులు అమానుషం

**- ఉద్యోగులకు రక్షణ కల్పించాలి ఉద్యోగ జేఏసీ**

భువనగిరి కలెక్టరేట్ , అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):



విధుల్లో ఉన్న ఉద్యోగులపై దాడులు చేయడం, దుర్భాషలాడటం అమానుషమని యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ జేఏసీ పేర్కొంది. ఉద్యోగులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఉద్యోగులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. భూదాన్‌పోచంపల్లి మండలంలో ఈ నెల 1న విధుల్లో ఉన్న మహిళా వైద్యురాలిపై చికిత్స కోసం వచ్చిన దుద్యాల వెంకట తిరుపతి దాడి చేయడంతో పాటు కంప్యూటర్‌ను ధ్వంసం చేసిన ఘటనను ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్, టీజీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులపై దాడులు చేయడం సమస్యలకు పరిష్కారం కాదన్నారు. ఉద్యోగుల విధుల్లో ఏవైనా తప్పులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. అంతేగానీ భౌతిక దాడులకు పాల్పడటం, దుర్భాషలాడటం ఏమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఉద్యోగులు విధి నిర్వహణలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలని, ఉద్యోగులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది.







## సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తే కఠిన చర్యలు : ఆర్టీఐ కమిషనర్

పెద్దపల్లి, అక్టోబర్ 03: ( వార్త వేదిక సూర్య )

పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ నిర్మాణాలు, అక్రమ నిర్మాణాల సమాచారాన్ని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ ) కింద ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ దాఖలు చేసిన అప్పీల్‌పై శనివారం తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కార్యాలయం లో విచారణ జరిగింది. ఈ విచారణకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ హాజరై తన వాదనలు వినిపించారు.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో ఇవ్వకుండా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నిర్లక్ష్య ధోరణి వహిస్తూ, నియంతృత్వంగ వ్యవహరిస్తుందని, అడిగిన సమాచరన్ని అధికారులు అందించకపోవడంపై విచారణ సందర్భంగా కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమాచారం హక్కు చట్టం కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించిన హక్కు అని, ప్రజలు కోరిన సమాచారాన్ని చట్టప్రకారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు దాచిపెట్టకుండా పారదర్శకంగా అందించాలని సూచించారు.

ఆర్టీఐ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ముందుకు సాగాలన్నారు.

డిసెంబర్ 25న సమాచారాన్ని కోరితే 30రోజుల్లో సమాచారం ఇవ్వాలని తెలియదా అని వారు అధికారులను ప్రశ్నించారు. అదే విధంగా ఇట్టి సమాచారాన్ని మెదటి అప్పిల్ దరఖాస్తు పెట్టినప్పటికి కూడ స్పదించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేసారని, ఫైన్లు తప్పవని మరొక 15రోజులు గడువు ఇస్తున్నామని అయినప్పటికీ సమాచారం ఫిర్యాదు దారుడికి అందించకపోతే కార్పొరేషన్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు షోకాజ్ నోటీస్ లు జారి చేస్తామని కమిషన్ హెచ్చరించిందని దినేష్ ఒక ప్రకటన లో తెలిపారు.

## కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలకు 12 ఏళ్లు..

**కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై చింతా ప్రభాకర్ తీవ్రస్థాయిలో ఫైర్**

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి అక్టోబర్ 03:




కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను కేసీఆర్ అమలు చేశారని అన్నారు. ముఖ్యంగా పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కేసీఆర్ సుపరిపాలనను చూసి ప్రజలు ఆకర్షితులయ్యారని, అయితే ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని చింతా ప్రభాకర్ విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరుగుతోందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా గత 12 ఏళ్లలో లక్షలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిందని, ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చింతా ప్రభాకర్ అన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా 12 ఏళ్లలో 16.78 లక్షల కుటుంబాలు లబ్ధి పొందాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, ఎస్‌కే రషీద్, మల్ల గౌడ్, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, చిల్వేరి ప్రభాకర్, వేణుగోపాలస్వామి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు కొత్తపల్లి నాని, జలంధర్, పొన్న దశరథ్‌రెడ్డి, నాయికోటి నవీన్, శ్రీకాంత్, జాఫర్, నాయకులు శ్రావణ్‌రెడ్డి, రాజేందర్‌నాయక్, గోవర్ధన్‌రెడ్డి, రుక్మోద్దీన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERALNEWS
https://epaper.vaarthavedikasurya.com




# నాగర్‌కర్నూల్



## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్

పెద్దపల్లి, అక్టోబర్ - 03: ( వార్త వేదిక సూర్య )

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. సతీష్ కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లి డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రేంజ్, మంథని రేంజ్ సిబ్బంది, పెద్దపల్లి పోలీస్ తో కలిసి సంయుక్తంగా పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించి వేటకు ఉపయోగించు వలలు క్లచ్ వైర్లు,జాలీలు, ఉచ్చులు,కత్తులు,ఇనుప కేజులు,నైలాన్ తాళ్ళు, బైండింగ్ వైర్ లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎవరైనా అక్రమంగా అడవిలో వన్యప్రాణులను వేటాడితే వేటాడిన వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్ హెచ్చరించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ ఆర్ ఓ టి. సతీష్ కుమార్ తో పాటు ఎం వినయ్ నాయక్ అటవీ క్షేత్ర అధికారి మంథని, డిప్యూటీ రేంజ్ అధికారులు పి దేవదాస్,ఎన్ రమేష్ జే తిరుపతి, జి కొమురయ్య, సెక్షన్ అధికారులు ఎస్డి రహమతుల్లా ఎం నరసయ్య హెచ్ మంగీలాల్ , ఎండి అమిరుద్దీన్,రవి, ముదస్సర్ షా , బీట్ అధికారులు జి.రామ్మూర్తి ఎస్ మెగరాజ్, పవన్, ప్రదీప్,తిరుపతి,మాధురి, రంజిత,శ్రీకాంత్,అక్తర్ పాషా, రామ్ సింగ్ పాల్గొన్నారు.

## జ్యోతిర్వాస్తు విద్యాపీఠం లో ఘనంగా ఆరుద్రాష్టమి వ్రతం

### - వ్రత క్రతువుకు హాజరైన జగ్గారెడ్డి,నిర్మలా జగ్గారెడ్డి
### - 2700 మంది మహిళలతో సామూహిక వ్రతం

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య అక్టోబర్ 3 :



సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాడిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణ లో ఆరుద్రాష్టమి వ్రత క్రతువు కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. అరుద్రాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. 2700 మంది మహిళలతో సామూహిక ఆరుద్రాష్టమి వ్రతాన్ని నిర్వహించారు. నిర్మలా జగ్గారెడ్డి సైతం ఈ వ్రతం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరుద్రాష్టమి మహత్యం, అమ్మవారి విశిష్టత, పూజా విధానాలను నిర్వాహకులు భక్తులకు వివరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలతో ఫసల్‌వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగేరి శ్రీహరి, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు పాల్గొన్నారు.

## గడిపెల్లి శ్రీనివాస్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ -03: ( వార్త వేదిక సూర్య )



మంథని పట్టణంలోనీ మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన గడిపెల్లి శ్రీనివాస్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభినందించారు. రెండు రోజుల క్రితం జరిగిన మైత్రీ ఆటో యూనియన్ ఎన్నికల్లో శ్రీనివాస్ విజయం సాధించారు. ఈక్రమంలో శనివారం పట్టణంలోని రాజగృహాలో శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఆటో డ్రైవర్‌ల సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, యూనియన్‌కు అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అటో యూనియన్ నాయకులు స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరగకముందే నాలాకు మరమ్మతులు చేపట్టాలి

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, అక్టోబర్ 03(వార్త వేదిక సూర్య)



ఈశ్వరి బాయి నగర్ టెంపుల్ ఎదురుగా నాలాపై ఉన్న స్లాబ్‌లో ఒక భాగం విరిగిపోవడంతో ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. నాలా స్లాబ్ మరింత దెబ్బతిని కూలిపోయే అవకాశం ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ అక్కడికి చేరుకొని వెంటనే పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొనిరవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, తులసి, కవిత, పావని, నిమిత, ప్రశాంత్, వనజ, సునిత, ధనమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఆనవాళ్లు లేకుండా చేయాలన్నదే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన

### - మంథని చరిత్రను రూపుమాపడానికే తండ్రి పేరును అంటగడుతుండు
### - మార్కెట్‌ను కూలగొట్టి నాలుగు నెలలైనా తట్టెడు మట్టి తీయలే
### - కమీషన్‌లు వచ్చినా ఎన్నికల వరకు కొనసాగించేలా ప్రయత్నం చేస్తుండు
### - డిజైన్‌కే నాలుగు నెలలు పడితే కట్టడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో చెప్పాలే
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, అక్టోబర్ -03 ( వార్త వేదిక సూర్య )

మంథనిలో ఏ ఆనవాళ్లు లేకుండా చేయాలన్నదే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథనిలో నూతనంగా నిర్మించనున్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ , పబ్లిక్ హెల్త్ ఈఈ అధికారులతో ఫోన్ మాట్లాడి మార్కెట్ నిర్మాణంలో జాప్యంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీధర్ ఎనిమిదిసార్లు గెలిచి నియోజకవర్గంలోని పిల్లల భవిష్యత్ కోసం వారి జీవితాల కోసం ఒక్కసారి కూడా ఆలోచించలేదన్నారు. కానీ మంథని చరిత్రను రూపుమాపడానికి, ప్రతి దానికి తన తండ్రి పేరు పెట్టుకోవడానికి తన తండ్రే మొత్తమని ఈ సమాజానికి ఇష్టం లేకున్నా అంటగట్టేందుకు చేస్తున్న ప్రయత్నమని ఎద్దేవా చేశారు. దుద్దిళ్ల శ్రీధర్ అనాలోచిత నిర్ణయాలతో మంథని మార్కెట్ ఆనవాళ్లు లేకుండా పోతున్నాయని, మంథని పుట్టినప్పుడే ఈ మార్కెట్ పుట్టిందని, ఈ మార్కెట్ ఆనవాళ్లు ఉండవద్దని, చరిత్ర కనబడనీయవద్దని దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తున్నాడని అన్నారు. నాలుగు నెలల క్రితం మార్కెట్ నిర్మాణం కోసం ఉన్న మార్కెట్‌ను డిస్మెంటల్ చేశారని, ఇప్పటి వరకు తట్టెడు మట్టి తీయకుండా ఉండటం అవమానమన్నారు. కమీషన్ రాలేదనో కమీషన్ వచ్చినా ఎన్నికల వరకు కొనసాగించాలనో పనులు ఇంకా మొదలు పెట్టడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ఓట్ల కోసం పోతే మా పిల్లలు చదువుకున్నరని, ఒక ఐటీ కంపెనీ, ఇండస్ట్రీ పెట్టలేదని, నీ కుటుంబం మాత్రం వేల కోట్లు సంపాదించుకున్నారని అడుగుతరని ఒకటో రెండో బంగ్లాలు కట్టించి వీటిని చూసి మురిసిపోతరని, ఇలాగే ఎన్నికల వరకు కొనసాగించే కార్యక్రమంగా కనబడుతోందని ఆయన విమర్శించారు. మార్కెట్ నిర్మాణంపై కమీషనర్‌తో మాట్లాడితే డిజైన్స్‌కే సమయం గడిచిపోయిందని చెప్తున్నరని, అంటే నాలుగు నెలలు డిజైన్స్‌కు పోతే కట్టడానికి ఇంకా ఎన్ని ఏండ్లు పడుతుందో ఎమ్మెల్యే అధికార యంత్రాంగం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబమని ప్రతిసారి చెప్తున్నా అయినా 40ఏండ్లు అవకాశం ఇచ్చినా వారి కష్టాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇంత పెద్ద సమాజంలో కూరగాయాలు అమ్ముకునెటోళ్ల ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు ఉంటరే తప్ప దుద్దిళ్ల కుటుంబానికి చెందిన వాళ్లు ఎవరూ ఉండరు అయినా వాళ్లను ఓర్వకుండా చెట్టుకొకరు పుట్టకొకరిని చేసిండని ఆయన వాపోయారు. వేల కోట్లు సంపాదిస్తున్నా ఓట్లు వస్తే ఓటుకు ఐదు వేలు ఇస్తాననే అహంకారంతో ఉన్నరని అన్నారు. రెండు రోజుల క్రితం కాటారంలోని మార్కెట్ ను సందర్శించడం జరిగిందని, అక్కడ కూడ ఇలాగే వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన గురించి మన పిల్లల భవిష్యత్ గురించి, కరెంటు, నీళ్ల గురించి ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. కమీషన్‌లు వచ్చాయని కాళేశ్వరం గుడిని కూలగొట్టిన చరిత్ర దుద్దిళ్లదని అన్నారు. వచ్చే ఏడాది పుష్కరాలు వస్తయని, అప్పటిలోగా మార్కెట్ పూర్తి కాకపోతే చిరువ్యాపారులకు తీరని నష్టమే ఉంటుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంతో ఏ సంబంధం లేనోడు ఎమ్మెల్యే అయితే ఎలా ఉంటదో దుద్దిళ్ల శ్రీధర్‌ను చూస్తే అర్థమవుతుందన్నారు. శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నా పనులు చేయకుండా ఇంకా ఏదో గొప్పగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవ చేశారు. మున్సిపల్ భవనం, ఆసుపత్రి మంచిగా ఉన్నా కూడా కమీషన్ కోసం ఎక్కడెక్కడో కట్టిస్తున్నాడని, పురాతణ ఆనవాళ్లు లేకుండా చేయాలన్నదే దుద్దిళ్ల శ్రీధర్ లక్ష్యమని అర్థం అవుతుందన్నారు. నాలాంటి గరీబోడు ఎదిగితే కళ్లలో కారంపోసుకుని లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలకు దూరం చేశాడని, తుది శ్వాస వరకు ప్రజల పక్షాన పోరాటం చేసి దుద్దిళ్ల శ్రీధర్‌కు ప్రజాక్షేత్రంలో పనిస్మెంట్ ఇప్పిస్తానని అన్నారు. తనకు చిన్నప్పటి నుంచే ఈ మార్కెట్‌తో సంబంధం ఉందని, తన తండ్రి ఇక్కడే గొడ్ల అంగడి నడిపేవాడని, ఈ మార్కెట్‌తో పెనవేసుకుని పెరిగానని, అందుకే ఈ ఆందోళన అని ఆయన అన్నారు. తండ్రి ఆశయాలని పదేపదే చెప్తున్న ఎమ్మెల్యే ప్రజలను ఇబ్బంది పెట్టడం, వ్యాపారులను ఎటు కాకుండా చేయడమేనా అని ప్రశ్నించారు. మీ నాయన పేరు అసెంబ్లీకి పెట్టుకున్నవ్ కదా...జయంతి వర్ధంతిలను ప్రభుత్వపరంగా జరుపుకుంటున్న మంథని ఎమ్మెల్యే చేతిలో ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉన్నా నలుగురికి ఉద్యోగాలు ఇప్పించని ఘనుడని అన్నారు. ఒకవైపు 80ఏండ్ల స్వాతంత్ర్యాన్ని గొప్పగా జరుపుతుంటే మరోవైపు తాము ఆకలితో అలమటిస్తున్నామని, 40ఏండ్ల అయ్యా కొడుకుల పాలన ప్రజలకు పనిస్మెంట్‌లా ఉందన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం మార్కెట్ పనులు ఎందుకు మొదలుపెట్టలేదో జవాబు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## దళిత మహిళ మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
### నల్లగొండ జిల్లాలో దళితులు, గిరిజనులపై దాడులను అరికట్టాలి
### - ఏదుళ్ళ సునీత సిఐటీయు నాంపల్లి మండల కన్వీనర్



నాంపల్లి అక్టోబర్ 3(వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలో గ్రామ సభ సందర్భంగా దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవిపై జరిగిన దాడిని సిఐటీయు నాంపల్లి మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత తీవ్రంగా ఖండించారు.

గ్రామ సభ సందర్భంగా గనిపల్లి మాధవిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటన అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిందని, దళిత మహిళపై బహిరంగంగా దాడి చేయడం ప్రజాస్వామ్య సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు.గ్రామ సభలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సి ఉండగా, ఒక మహిళను కులపరంగా అవమానించడం, అసభ్య పదజాలంతో దూషించడం, దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు, ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇటీవల కాలంలో నల్లగొండ జిల్లాలో దళితులు, గిరిజనులపై కుల దూషణలు, దాడులు, హత్యలు, అత్యాచారాలు వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ వాటిని అరికట్టడంలో పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పాలడుగు నాగార్జున అన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు జరిగితే కఠినంగా వ్యవహరించి, బాధితులకు తక్షణ న్యాయం అందించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు.

నల్లగొండ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పర్యవేక్షించి, జిల్లాలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు, కుల వివక్ష ఘటనలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టపరమైన రక్షణ, న్యాయం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

దళితులు, గిరిజనులపై కుల వివక్షకు, దాడులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని ఏదుళ్ళ సునీత పిలుపునిచ్చారు.

కుల వివక్షకు తావులేని సమాజం కోసం, దళితులు-- గిరిజనుల ఆత్మగౌరవం మరియు రక్షణ కోసం సిఐటీయు నిరంతరం పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు



## ఘనంగా మాడిపెల్లి శంకర్, జక్కని అనంతము, పిప్పలపల్లి అగేశ్వర్ రావు, సదానందా స్వామి జన్మదిన శుభాకాంక్షలు

సికింద్రాబాద్, అక్టోబర్ 03 (వార్త వేదిక సూర్య)

మాడిపెల్లి శంకర్, జక్కని అనంతము, పిప్పలపల్లి ఆగేశ్వర్ రావు, సదానంద స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్నేహితులు, శ్రేయోభిలాషులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించారు. జన్మదినోత్సవం జరుపుకుంటున్న మాడిపెల్లి శంకర్, జక్కని అనంతము, పిప్పలపల్లి ఆగేశ్వర్ రావు, సదానంద స్వామి గార్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోకల నాగేందర్, మంద మురళి, లింగమయ్య యాదవ్, సంజీవరావు, బండారి పవన్, బాలకృష్ణ గౌడ్, గోప ఆనంద్, రాజశేఖర్ గుప్తా, అంజయ్య, సుధాకర్ రావు, సాదినేని నవీన్ కుమార్, కాసుల సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ గౌరారంలో రీ-సర్వేను పరిశీలించిన చండూరు ఆర్డీఓ శ్రీదేవి

నాంపల్లి అక్టోబర్ 3(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం బ్రాహ్మణ గౌరారం గ్రామంలో రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల (ఎఅశ్రీశ్రీఖస్త్రవ దీశీబఅఖితీఎ) గుర్తింపు పనులను చండూరు ఆర్డీఓ శ్రీదేవి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సరిహద్దుల మార్కింగ్, సర్వే రికార్డులను ఆమె ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, రైతులు మరియు గ్రామస్థులకు ఎలాంటి వివాదాలు తలెత్తకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత సమయంలోగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి తహసీల్దార్ అంబాటి ఆంజనేయులు, సర్వేయర్, పంచాయతీ అధికారులు (గ్రాం) మరియు స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాల బ్రాంచ్ కెనాల్ పై వంతెన ప్రారంభోత్సవం

### - కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 03:( వార్త వేదిక సూర్య )



కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ, పట్టణాల్లో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే ఎన్. ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం చిలుకూరు మండల పరిధిలోని బేతవోలు రోడ్డులో ముత్యాల కాలువపై కోటి రూపాయాలతో నిర్మించిన నూతన వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అబివృద్ధిలో రాష్ట్రంలో కోదాడ నియోజకవర్గంను మొదటి స్థానంలో నిలుపుతామని అన్నారు. బేతవోలు రోడ్డును రూ. 16 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు చేశామని, అలాగే కోటి రూపాయాలతో నూతన వంతెన నిర్మించినట్లుగా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో లింక్ రోడ్లుకు అధిక ప్రాధన్యత ఇస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ సీఈ నాగభూషన్రావు, ఈఈ జె. సత్యనారాయణ, డీఈ రామకృష్ణ, ఏఈలు మాసన, మల్సూర్, తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శి పింద్రతి హనుమంతరావు, మాజీ ఎంపీపీలు బజ్జూరి వెంకట్రెడ్డి, బొలిశెట్టి నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, సర్పంచ్లు వట్టికూటి నాగయ్య, కొల్లు పుల్లమ్మ నాగయ్య, బాదె లింగయ్య, పాయిలి నాగరాజు, చిలుకూరు, బేతవోలు ప్యాక్స్ చైర్మన్లు అలసకాని జనారన్, బజ్జూరి రవీందర్ రెడ్డి, యడవల్లి పుల్లారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### - తహసిల్దార్ కమలాకర్

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 03:( వార్త వేదిక సూర్య)

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అనంతగిరి తహసిల్దార్ కమలాకర్ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని కొత్తగూడెం,పాలేరు వాగు పరిధిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. కొందరు వ్యక్తులు రాత్రి,పగలు తేడా లేకుండా పడవలతో ఇసుకను తోడి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని సమాచారం వచ్చిందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ,పోలీస్,మైనింగ్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేస్తామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లను సీజ్ చేసి,అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణా వలన భూగర్భ జలాలు అడుగంటి రైతులు నష్టపోతున్నారని,అందుకే ఇలాంటి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని,ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు,రైతులకు తహసిల్దార్ కమలాకర్ విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ నూతన భవనాన్ని ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 03:( వార్త వేదిక సూర్య)

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో సర్పంచ్ గోపతి లలితమ్మ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులు రూ. 12 లక్షలతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నూతన భవన నిర్మాణంతో చిన్నారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను మరింత విస్తరించడంతో పాటు, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ఫ్రిజ్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుష్మ, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, చిలకమూడి శ్రీనివాసరావు, సంధ్యారాణి, బాబు నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కవి నక్క శ్రీనివాస్ 'మట్టి.. మహిళ... మనిషి' కవితా సంకలనం ప్రతుల పంపిణీ

నాంపల్లి అక్టోబర్ 03(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత, సికింద్రాబాద్ గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ పాలనాధికారి నక్క శ్రీనివాస్ రచించిన 'మట్టి.. మహి ళ. మనిషి' కవితా సం కలనం ప్రతులనుశనివారం స్థానిక విలేకరులకు, అధికారులకు అందజేశారు.

గత ఆగస్టులో హైదరాబాద్ రవీంద్రభారతిలో శాసనమండలి సభ్యులు, ప్రముఖ కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ పుస్తక ఆవిష్కరణ జరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రచయిత నక్క శ్రీనివాస్ తమ పుస్తక ప్రతులను జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, టీయూడబ్ల్యూజే (143) మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి యాదయ్య, నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, భక్తి ఛానల్ ఎడిటర్ కామిశెట్టి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బుర్రి శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ... ఈ కవితా సంకలనాన్ని నాంపల్లి శాఖా గ్రంథాలయంలో, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. సాహిత్య అభిమానులు, పాఠకులు ఈ పుస్తకాన్ని చదివి తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 136
ఆదివారం
04 అక్టోబర్ 2026



## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

### భీమ్ ఆర్మీ, బీసీ సంఘాల డిమాండ్

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య )

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని భీమ్ ఆర్మీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు, మైనార్టీ నాయకులు, విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. భీమ్ ఆర్మీ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు వంగూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు సామాజిక న్యాయం కల్పిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో మాత్రం బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. బీసీ కులగణన నిర్వహించామని చెబుతున్న ప్రభుత్వం, బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో ఎందుకు జాప్యం చేస్తుందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు కనీసం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని కోరారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు. బీసీ మేధావులు, విద్యార్థులు, పట్టభద్రులు తమ హక్కులు, రిజర్వేషన్ల కోసం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. బీసీలకు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించకపోతే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేసి తమ నిరసనను తెలియజేస్తామని హెచ్చరించారు. బీసీ ప్రజాప్రతినిధులు కూడా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్, శ్రవణ్ కుమార్, వెంకట్, ఎం.డి. సోయల్, వినోద్, రాజేష్ కుమార్, మధు, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ జగదీష్, పల్లవి

నాగర్ కర్నూల్ అక్టోబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :



బిజినపల్లి మండలంలో బస్టాండు ప్రాంగణంలో నాగర్ కర్నూల్ మణికంత స్పెషల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం బిపి, షుగర్ తో బాధపడే రోగులకు టెస్టులతో పాటు దానికి సంబంధించిన మందులను కూడా సరఫరా చేయడం జరుగుతుందని డాక్టర్ జగదీష్, డాక్టర్ పల్లవి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్, డాక్టర్ పల్లవి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు బిజినపల్లి బస్టాండ్ ప్రాంగణంలో ఉచిత క్యాంపు నిర్వహించడం జరుగుతుంది ఈ అవకాశాన్ని బిజినాపల్లి మండల చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా బీపీ, షుగర్, గర్భిణి బాలింత మహిళలకు నాగర్ కర్నూల్ శ్రీ మణికంత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా టెస్టులతో పాటు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని బిజినపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయాంతం చేయాలని డాక్టర్ జగదీష్ కోరారు.

## కరీంనగర్ లో జాబ్ మేళా

కరీంనగర్ అక్టోబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :

కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్‌లోని "లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్" ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాల భర్తీ కోసం కరీంనగర్‌లో జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వై తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి కల్పన కార్యాలయంలో 06.10.2026 మంగళవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు.

వేదిక ప్రభుత్వ ఈ–సేవ కేంద్రం పై అంతస్తు, కాశ్మీర్‌గడ్డ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హాజరయ్యే అభ్యర్థులు వారి విద్య అర్హత పత్రాలు

క్రింది పత్రాలతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను ఆధార్ కార్డ్,పదవ తరగతి మెమో,కుల ధృవీకరణ పత్రం సర్టిఫికెట్లు తమ వెంట తెచ్చుకోవాలని అన్నారు.

పూర్తి వివరాలకు కింది నెంబర్లను సంప్రదించాలని 9908230384,9963357250,అర్హత మరియు ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## TWU &SWF INTUC SWU ఐక్య కూటమి ఆధ్వర్యంలో ప్రచార జాతా

నాగర్ కర్నూల్ అక్టోబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ డిపో ముందు ప్రచార జాతా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిపోలోని ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ ప్రచార జాత ముఖ్య అతిథుల హాజరైన ఎంఔఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగయ్య గౌడ్ ఎంఔఖ రీజినల్ అధ్యక్షులు వి.ఎస్ నారాయణ ూాఔఖీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రభాకర్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు దశాబ్దం తర్వాత ఆర్టీసీలో జరుగుతున్న ఈ ఎన్నికలు చాలా కీలకమైనయని గత ప్రభుత్వము నిరంకుశంగా ఆర్టీసీలో యూనియన్లను అణిచి వేసిందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రెండు పీఆర్సీలు,

డి. ఏ లు చెల్లించడం జరిగింది

వీటితోపాటు ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలను నిర్వహించుకోవడానికి అనుమతించినది ఇందులో భాగంగా అక్టోబర్ 9వ తేదీన జరిగే యూనియన్ ఎన్నికల్లో డిపో ఉద్యోగులు ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన రెండు ఓట్లు బాణం గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు TWU డిపో అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి, డిపో చైర్మన్,SWF డిపో అధ్యక్ష, కార్యదర్శులు రీజినల్ నాయకులు గ్యారేజీ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని డిపో ప్రచార కార్యదర్శి కె ఎస్ ప్రవీణ్ కుమార్,పిఎస్ రావు తెలియజేశారు.

## 24 పీఎం శ్రీ పాఠశాలల్లో గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకం

### నెలకు రూ.16,500 గౌరవ వేతనం.. అక్టోబర్ 8 వరకు దరఖాస్తులకు అవకాశం

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

జిల్లాలోని 24 పీఎం శ్రీ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు మెరుగైన విద్యా సేవలు అందించేందుకు గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్లను నియమించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి వెల్లడించారు. సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు.

నవంబర్ 2026 నుంచి మార్చి 2027 వరకు ఐదు నెలల పాటు తాత్కాలిక ప్రాతిపదికన ఈ నియామకాలు కొనసాగనున్నాయి. ఒక్కో పాఠశాలకు ఒకరి చొప్పున మొత్తం 24 మంది ఎడ్యుకేటర్లను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.16,500 గౌరవ వేతనం అందజేయనున్నారు.

**అర్హతలు ఇవే..**

ప్రత్యేక విద్యలో నిర్దేశించిన విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, బీఈడీ జనరల్‌తో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ డిప్లొమా లేదా పీజీ డిప్లొమా వంటి అర్హతలు ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. స్థానిక అభ్యర్థులకు గ్రామం, మండలం, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత కల్పించనున్నారు.

**అక్టోబర్ 8 చివరి తేదీ**

ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 8వ తేదీ వరకు సంబంధిత పాఠశాలల్లో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

**నియామకాలు చేపట్టనున్న 24 పాఠశాలలు**

చిన్నచింతకుంట, మహబూబ్‌నగర్ రూరల్, భూత్పూర్, బాలానగర్, జడ్చర్ల, కోయిలకొండ, గండీడ్, హన్వాడ, దేవరకద్ర, కౌకుంట్ల, అడ్డకల్, మూసాపేట్, మహబూబ్‌నగర్ అర్బన్, నవాబ్‌పేట, రాజాపూర్, మిడ్జిల్ మండలాల్లోని ఎంపిక చేసిన 24 పీఎం శ్రీ పాఠశాలల్లో ఈ నియామకాలు జరగనున్నాయి.

## ఎదిర రోడ్లకు మహర్దశ.. రూ.80 లక్షలతో సీసీ రోడ్డు!

### 5వ డివిజన్ అభివృద్ధికి మరో అడుగు.. రోడ్డు పనులకు శ్రీకారం

### ఎదిరలో అభివృద్ధి బాట.. సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### వార్డుల అభివృద్ధే లక్ష్యం.. యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ ఎదిరలో యూఐడీఎఫ్ నిధులు రూ.80 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమన్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి



సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు లలితా భాను చందర్, పెద్దగొల్ల నర్సింహులు, రామస్వామి, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అరుణమ్మ భరోసా..

### త్వరలో ఎంపీ నిధులు!

### సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్లు, హైమాస్ట్ లైట్లకు నిధుల కోసం వినతి

### సర్పంచుల సమస్యలపై స్పందించిన డీకే అరుణ

### బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీని కలిసిన ఉట్కూర్, నర్వ మండల బీజేపీ సర్పంచులు

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎంపీ నిధులు మంజూరు చేయాలని ఉట్కూర్, నర్వ మండలాలకు చెందిన బీజేపీ సర్పంచులు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు శనివారం మహబూబ్‌నగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి గ్రామాల సమస్యలను వివరించారు. సర్పంచుల ఎన్నికలు జరిగి ఏడాది కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయడం లేదని వారు పేర్కొన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి వాటర్ ప్లాంట్లు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచుల విజ్ఞప్తిపై



స్పందించిన డీకే అరుణ త్వరలోనే ఎంపీ నిధుల ద్వారా అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామాల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినందుకు ఆమెకు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల బీజేపీ అధ్యక్షుడు అజిత్ సింహారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు పేట లలితా వెంకట్ రెడ్డి, దిశా సభ్యుడు కిరణ్, బిజ్వార్ సర్పంచ్ అంజయ్య, మొగదుంపూర్ సర్పంచ్ తిరుమలేష్, కొత్తపల్లి సర్పంచ్ నర్సింహ, పెద్దజెట్రం సర్పంచ్ వెంకటేష్, లంకల్ ఉపసర్పంచ్ విజయ్ రామ్, శ్రీధర్ శెట్టి, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, పాతపల్లి వెంకటేష్, మొగదుంపూర్ శ్రీనివాస్, పులిమామిడి విజయన్ గౌడ్, కృష్ణ తదితరులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మహబూబ్‌నగర్ పోలీసుల సత్తా

### బ్యాడ్మింటన్‌లో రజతం.. లాన్ టెన్నిస్‌లో కాంస్యం

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ సిబ్బంది సత్తా చాటారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి రెండు పతకాలను సాధించారు.

బ్యాడ్మింటన్ డబుల్స్‌లో డీఏఆర్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ లింగం, టూ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ జోడీ రజత పతకం సాధించింది. అలాగే లాన్ టెన్నిస్ డబుల్స్‌లో డీఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ ఇమ్రాన్, లింగం జోడీ కాంస్య పతకం సాధించింది.

పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపి జిల్లాకు పతకాలు తీసుకురావడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు.

క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ,



ఏకాగ్రత, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బందిలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరింతగా రాణించేలా సహకారం అందిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఎస్పీ సీసీ రామ్‌రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవిబాబు, డీటీసీ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్‌కుమార్, అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్యారసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై పాదయాత్రకు అనుమతి కోరిన జర్నలిస్టులు..

### జిల్లా ఎస్పీ కి వినతి.. పోలీస్ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి..

### ఈ నెల 10న పాలమూరు నుంచి ప్రజాభవన్ వరకు పాదయాత్ర..

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య ):

వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 10న చేపట్టనున్న 'పాలమూరు టు ప్రజాభవన్' పాదయాత్రకు అనుమతి ఇవ్వడంతో పాటు పోలీస్ రక్షణ కల్పించాలని కోరుతూ జర్నలిస్టులు జిల్లా ఎస్పీ డి.జానకిని కలిసి వినతిపత్రం అందించారు.

ఎఫ్ డబ్ల్యూ జె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్రకు సంబంధించి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి జర్నలిస్టులు తమ సమస్యలను వివరించారు. ఐ ఎఫ్ డబ్ల్యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ మంగళగిరి యాదగిరి, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహరాజ్, ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, ఎం.డి. మోయజ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నర్సింహులు తదితరులు ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మంగళగిరి యాదగిరి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న పలువురు వర్కింగ్ జర్నలిస్టులకు ఇప్పటికీ సొంత ఇళ్లు లేవని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం



చూపించాలనే ఉద్దేశంతోనే పాదయాత్ర చేపడుతున్నట్లు వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పాదయాత్ర నిర్వహిస్తామని, నగర ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకుల మద్దతు కోరుతున్నామని తెలిపారు.

ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులు అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని, కొందరు ఇప్పటికే మృతి చెందిన విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. పేద కుటుంబాలకు చెందిన పలువురు జర్నలిస్టులు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో గతంలో పలు దశల్లో పోరాటాలు నిర్వహించినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల సమస్యను తీసుకెళ్లి పరిష్కారం సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొనే జర్నలిస్టులకు పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని ఎస్పీని కోరారు. జర్నలిస్టుల వినతిపై జిల్లా ఎస్పీ డి.జానకి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఇళ్లు అందని జర్నలిస్టులు ఎంతమంది ఉన్నారనే విషయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రకు సంబంధించిన వివరాలను, జర్నలిస్టుల సమస్యలను ఆమె ఆరా తీశారు.



# మహబూబ్‌నగర్



## మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి కేటీఆర్ అండ

### బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఆల

### ఇద్దరు కుమార్తెల చదువుల బాధ్యతకు భరోసా

మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ కార్యకర్త మృతిచెందడంతో ఆ కుటుంబానికి పార్టీ అండగా నిలిచింది. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం రామనాథపురం గ్రామానికి చెందిన బజారు ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆంజనేయులు భార్య మనీషా, తల్లికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఆంజనేయులు చికిత్స పొందుతున్న సమయంలోనూ ఆర్థిక సహాయం అందించామని, అయినప్పటికీ ఆయనను కాపాడుకోలేకపోవడం బాధాకరమన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన మనీషా, ఇద్దరు కుమార్తెలు కావ్యశ్రీ, కీర్తన భవిష్యత్తుకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇద్దరు బాలికల చదువులకు అవసరమైన సహాయాన్ని అందిస్తానని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## మిషన్ భగీరథ నీటి వృథా.. అధికారుల నిర్లక్ష్యమేనా?

### నవాబుపేట మండలం యన్మన్‌గండ్ల ప్రధాన రహదారి పక్కన నెలలుగా లీకేజీ

మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):



ప్రజలకు తాగునీటిని అందించాల్సిన మిషన్ భగీరథ నీరు రోడ్డుపై వృథాగా పారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నవాబుపేట మండలం యన్మన్‌గండ్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ నుంచి నీరు లీకేజీ అవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

విలువైన తాగునీరు ఇలా రోడ్డుపై వృథాగా ప్రవహిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విద్యుత్ సమస్యను కారణంగా చూపుతూ మండలంలోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు పైప్‌లైన్ లీకేజీలతో నీరు వృథాగా పోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. రహదారి వెంట నీరు వృథాగా ప్రవహిస్తుంటే వాహనదారులు, పాదచారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ అధికారులు స్పందించి లీకేజీని పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. నీటి వృథాను అరికట్టి మండలంలోని గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాను సక్రమంగా అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఊర్కొండలో వైభవంగా 77వ ఉర్సు షరీఫ్ వేడుకలు

### ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):



ఊర్కొండ మండల కేంద్రంలోని గేట్ బస్టాండ్ సమీపంలో హజ్రత్ ఖాజా సయ్యద్ షా అమీర్‌ఉద్దీన్ వారి 77వ వార్షిక ఉర్సు షరీఫ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం దర్గా నిర్వాహకులు, భక్తులను కలిసి ఉర్సు షరీఫ్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ లక్ష్మారెడ్డితో పాటు స్థానిక సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులను ఉర్సు నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం ఈ నెలలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డిని కలిసి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ రమావత్ వాల్యా నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ముడా డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఊర్కొండ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య )

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, రైతు సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు తీసుకుని చర్యలు చేపట్టాలని అఖిల భారత కిసాన్ సభ 36 వ మహాసభ ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రైతు సంఘం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 15 నుంచి 18 వ తేదీ వరకు నల్లగొండ నగరంలో అఖిల భారత కిసాన్ సభ 36 వ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేసేందుకు రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు కమిటీలు ఏర్పాటు చేసి రైతుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం తగదు

**- బాధితులకు తక్షణమే రిలీఫ్ నిధులు విడుదల చేయాలి**

**- సివిఎంసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గండు నర్సింహ**

**యాదాద్రి భువనగిరి /వార్త వేదిక సూర్య:-**

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం తగదని సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (సీవీఎంసీ) రాష్ట్ర కోఆర్డినేటర్ గండు నర్సింహ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీవీఎంసీ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇటీవల కాలంలో దాడులు, కులవివక్ష కేసులు పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పవిత్రమైన వినాయక నిమజ్జనం ఉత్సవాల్లో సైతం కుల వివక్ష, దాడులు జరగడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. దాడులకు గురైన బాధితులకు చట్టపరంగా భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాం గానిదేనని గుర్తుచేశారు. అట్రాసిటీ చట్టం నిబంధనల ప్రకారం బాధితులకు అందాల్సిన రిలీఫ్ (పరిహారం) నిధులను, పునరావాసాన్ని తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

**ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష**

జిల్లాలో నమోదైన అట్రాసిటీ కేసుల స్థితిగతులను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు ఇకపై ప్రతి మూడు నెలలకోసారి సీవీఎంసీ సమావేశాలు నిర్వహిస్తామని నర్సింహ వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోరారు. దళిత బహుజన శ్రామిక యూనియన్, పౌర సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటికే జిల్లా, మండల స్థాయి కమిటీలకు ఈ చట్టంపై ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నట్లు ఆయన వివరించారు. సీవీఎంసీ జిల్లా కోఆర్డినేటర్ శివలింగం సమన్వయకర్తగ వ్యవహరించిన ఈ కార్యక్రమంలో.. కమిటీ సభ్యులు బట్టు రామచంద్రయ్య, నాగారం శంకర్, కేవీపీఎస్ నాయకులు అన్నంపట్ల కృష్ణ, జిల్లా సభ్యులు కే. స్వరూప, రేపాక స్వామి, జే. జగన్, రేణుక, దాసరి లక్ష్మయ్య, వడ్డేపల్లి దాసు, దేశపాండ్య భారత్, పోశయ్య, సుంచు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ ఓబీసీల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), అక్టోబర్ 3 వార్తా వేదిక సూర్య**



జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్ తో టిపిసిసి ఓబీసీ విభాగం అధ్యర్యంలో అక్టోబర్ 4 వ తేదీన శంషాబాద్ లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్ పిలుపు ఇచ్చారు. బీసీలకు జనాభా ప్రాతిపతికన న్యాయమైన వాటా హక్కులు, కల్పించేందుకు ఓబీసీ కులగణన ఎంతో కీలకమని అన్నారు. ఈ లక్ష్య సాధన కోసం టిపిసిసి రాష్ట్ర ఓబీసీ చైర్మన్ శంషాబాద్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రావాలని కోరారు. ఓబీసీ కులగణను ప్రజలలోకి తీసుకువెళ్లడం తోపాటు బీసీల హక్కుల సాధన కోసం సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల బిసి ప్రజలందరూ సామన్యయం తో పని చేసిభారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేశం జన్మదిన వేడుకలు

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) అక్టోబర్3**

పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జె ల్లా వెంకటేశం జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్ విశ్రాంతిభవనంలో శాలువాలు కప్పి సన్మానించినారు కేకు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఉప సర్పంచ్ మోటే రమేష్ మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్ గుత్త నర్సిరెడ్డి బొడ్డు సాలయ్య మొహమ్మద్ నాసర్ గోదాస్ శ్రీమన్నారాయణ మొహమ్మద్ అక్రమ్ కేశవ్ దాస్ వెంకటేశం కోట సుధాకర్ సాల్వేర్ లింగం బొడ్డు శంకరయ్య కొండ శేఖర్ గౌడ్ కొమ్ము శేఖర్ గొరిగే శేఖర్ గొలుసుల ప్రసాద్ మొహమ్మద్ రిజ్వాన్ మిర్జా ఇనాయ తుల్లా బేక్ ముహమ్మద్ అజార్ మహమ్మద్ జానీ లవణం సాయి సైదాచారి కక్కిరేణి రవీందర్ తెల్ల ప్రసాద్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జువాజి శ్రీకాంత్ పట్టణ మహిళా అధ్యక్షురాలు భైరబోయిన శోభ తదితరులు పాల్గొన్నారు



# జ్ఞానేష్ కుమార్ ని వెంటనే తొలగించాలి

**- సర్ ను నిలిపివేసి.. తొలగించిన ఓటర్ల హక్కును పునరుద్ధించాలి... సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా**

**చౌటుప్పల్ అక్టోబర్ 3 వార్తా వేదిక సూర్య.** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) వెంటనే పదవి నుండి తొలగించాలని, సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ )ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఈ ప్రక్రియలో అన్యాయంగా ఓటర్ల జాబితా నుండి తొలగించిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పునరుద్ధించాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడు రాజ్యాంగా హక్కు అని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగించకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్, ఉష్కాగుల శ్రీనివాస్, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, తూర్పునూరి మల్లేష్, ఆర్టీవో పాషా, బొడ్డు రాజు, భావనలపల్లి స్వామి, ఎండి ఖయ్యూం, బొమ్మ కంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేశ్ గౌడ్

**బొమ్మలరామారం, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):**

బిజెపి ఓబీసీ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బైరగొని మహేష్ గౌడ్ శనివారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్, పాశం భాస్కర్, దుర్గాప్రతి లక్ష్మీనారాయణ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పసులటి రామచందర్ , కవిటికారి కృష్ణ, జిల్లా, మండల నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ గ్రామ గ్రామాన విస్తరించి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోనే దేశం అన్ని రంగాల్లో బలపడుతుందన్నారు.



# అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**- బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు లింగాల మధు గౌడ్.**

**అడ్డగూడూర్, అక్టోబర్ 3(వార్త వేదిక సూర్య)**




రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టబద్రులందరూ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ బీ ఆర్ఎస్వి నాయకులు లింగాల మధు గౌడ్ శనివారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టభద్రులు తమ పూర్తి వివరాలతో కూడిన ఫామ్ 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, విద్యావంతులైన పట్టభద్రులు చైతన్యవంతంగా ఓటర్ నమోదు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. గతంలో ఓటు హక్కు ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరు కొత్తగా మళ్లీ ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా నమోదు చేసుకోవలసి ఉంటుందని స్పష్టం చేశారు.

# జిల్లా కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), అక్టోబర్ 3 వార్త వేదిక సూర్య :**

యాదాద్రి భువనగిరి జిల్లా కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం న్యూ వివేరా హోటల్ లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ బాధ్యులు ప్రమాణ స్వీకారం చేశారు: అధ్యక్షులు: కట్కూరి నాగభూషణం ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ): బొడిగం సాయి కుమార్ కోశాధికారి (ట్రెజరర్): బెల్దే శ్రీధర్

ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ లు మాట్లాడుతూకాటన్ మిల్లర్లు, ట్రేడర్లు అందరూ ఐక్యమత్యంతో మెలిగి అసోసియేషన్ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యాపారులందరూ ఒకే వేదికపైకి వచ్చి సమస్యలను సమష్టిగా పరిష్కరించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాటన్ పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శనం చేశారు. పత్తి రైతులు, మిల్లర్లు, వ్యాపారుల మధ్య సామరస్య వాతావరణం నెలకొనాలని పేర్కొన్నారు. కాటన్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో నూతన కమిటీ ముందుండాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షులు కట్కూరి నాగభూషణం మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లాలోని కాటన్ మిల్లర్లు, ట్రేడర్ల సంక్షేమానికి, పరిశ్రమ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ కాటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీనివాస్ రావు, నందిని శ్రీనివాస్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేగురి వెంకన్న, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, వివిధ జిల్లాల నుండి కాటన్ మిల్లర్లు, ట్రేడర్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# గుంటక నర్సయ్య జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి

**-చేనేత సహకార సంఘ అధ్యక్షులు వెంకటేశం**

**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 03, (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం చేనేత సహకార సంఘాల స్థాపనకు ఆద్యుడు, చేనేత ఉద్యమ పితామహుడు, పద్మశాలి సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గుంటక నర్సయ్య పంతులు 123వ జయంతి వేడుకలు పల్లెర్ల గ్రామ మిశ్రమ చేనేత సహకార సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ... 'భృగ్వాదుల ప్రభావం' అనే గ్రంథాన్ని రచించి పద్మశాలిల వంశ చరిత్రను విశ్వవ్యాప్తం చేసిన గుంటక నర్సయ్య పంతులు జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత వృత్తి పరిరక్షణకు ఆయన చేసిన కృషి మరువలేనిదని, వారి ఆశయాలు మనందరికీ స్పూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎఫ్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలి

**- మోటకొండూరులో పోస్టర్ ఆవిష్కరణ**

**- ఉస్మానియా వర్సిటీ వేదికగా అక్టోబర్ 6న విద్యార్థి సదస్సు**



**మోటకొండూరు, అక్టోబర్ 3 (వార్త వేధిక సూర్య):-**

అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ విద్యార్థి సదస్సును విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు కొంపల్లి పరశురాం మాదిగ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరశురాం మాదిగ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో స్టూడెంట్ ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసే దిశగా ఈ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓయూలో జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ మాదిగ, ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జి ఆడెపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు గంధమల్ల నరసింహ, పట్టణ కార్యదర్శి బొట్ల సురేష్, మండల సహాయ కార్యదర్శి బొట్ల నవీన్ మాదిగ, నాయకులు బొట్ల నరేష్ మాదిగ, వంగపల్లి మొగులయ్య, బొట్ల సాయిలు మాదిగ, బొట్ల లక్ష్మయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మైలారం గ్రామ సర్పంచ్ బుడుమ వెంకటేష్**

**బొమ్మలరామారం, అక్టోబర్ 3 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మైలారం గ్రామ సర్పంచ్ బుడుమ వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని మైలారం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం పోషనోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం ఉన్నప్రాసన, గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులలో పోషణ ఆహార లోపం లేకుండా చూసుకోవాలన్నారు. గర్భిణీ బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గిరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, అంగన్వాడీ టీచర్ సుల్తానా, ఆశా వర్కర్, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యేకు వినతి



**వలిగొండ అక్టోబర్ 03 ( వార్తా వేదిక సూర్య ):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామానికి చెందిన మైసోల్ల రాజు తండ్రి శంకరయ్య ఇటీవలే తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా ,తనకి వైద్య చికిత్స నిమిత్తం సుమారు రూ.33 లక్షలు ఖర్చు కావడంతో, కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం నుండి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు సన్మానం

**తుంగతుర్తి, అక్టోబర్ 3 (వార్త వేదిక సూర్య):** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన మరియు 25 సంవత్సరాల సేవా కార్యక్రమంలో భాగంగా మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు పోగుల రేణుక ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సేవ సంకల్ప్ అభియాన్ లో భాగంగా అంగన్ మిలాన్ సేవ భారత్ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మండలంలోని కంచనపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సూపర్వైజర్ మధురమ్మ మరియు అంగన్వాడీ టీచర్లు, ఆయాలను బీజేపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలకు పలకలు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కూరాకుల అరుణ వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేశబోయిన నాగరాజు, తోట సరస్వతి, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ నాయకులు యాదగిరి, మల్లయ్య, రాములు, కొమురయ్య పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

సంపుటి : 2, సంచిక : 136 || ఆదివారం || అక్టోబర్ 4, 2026



# యాదాద్రి భువనగిరి

# సోలార్ ప్యానళ్లతో కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చు

**రూ.78 వేల వరకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ**

**అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించే అవకాశం**

**అవగాహన సదస్సులో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్**

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 3/వార్తా వేదిక సూర్య:-**

ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని భారీగా తగ్గించుకోవచ్చని భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (సేవా సేతు అభియాన్)' పథకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఈ పథకం కింద సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం రూ. 78 వేల వరకు సబ్సిడీని అందిస్తోందని తెలిపారు. అంతేకాకుండా, సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు. సోలార్ ప్యానళ్ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఇంటి అవసరాలకు వాడుకోగా.. మిగిలిన అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేసే అవకాశం కూడా ఉందని ఆమె స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం విద్యుత్ శాఖ అధికారులు, సోలార్ కంపెనీ ప్రతినిధులు ఈ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, సబ్సిడీ ఎలా అందుతుంది అనే విషయాలను ప్రజలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ కౌన్సిలర్ కుక్కదువ్వ సోమయ్య, విద్యుత్ శాఖ ఏఈ, లైన్‌మెన్లు, స్థానిక నాయకులు, మహిళలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

**నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు.. పార్టీ అధిష్ఠానం పరిశీలించాలని విజ్ఞప్తి**

**భువనగిరి టౌన్ అక్టోబర్ 3 వార్త వేదిక సూర్య :**



గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో సేవలందిస్తున్న తనను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) అవకాశం కల్పించాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ నాయకుడు విజ్ఞప్తి చేశారు.ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పార్టీ అప్పగించిన వివిధ బాధ్యతలను నిర్వహించినట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యలపై పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశానని పేర్కొన్నారు.భువనగిరి నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు అసెంబ్లీ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ నిర్ణయాన్ని గౌరవించి, పార్టీ అభ్యర్థుల విజయానికి పనిచేశానని తెలిపారు. 2019లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, 2023లో భువనగిరి అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, 2024లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయానికి తనవంతు కృషి చేశానని వివరించారు. 2020--2025 మధ్య భువనగిరి పురపాలక సంఘంలో కాంగ్రెస్ కౌన్సిలర్‌గా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. 2026 మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ విజయానికి కృషి చేశానన్నారు. అలాగే రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేశానని పేర్కొన్నారు.ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో కొత్తగూడెం--భద్రాచలం జిల్లా అబ్జర్వర్‌గా, జై బాబు--జై భీమ్--జై సంవిధాన్ కోఆర్డినేటర్‌గా, సంఘటన్ సృజన్ అభియాన్ అబ్జర్వర్‌గా, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్‌గా, వరంగల్ జిల్లా పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు.తన దీర్ఘకాలిక పార్టీ సేవలను పరిగణనలోకి తీసుకొని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించేందుకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సహకరించి సిఫారసు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పడగల ప్రతి పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**- జేరిపోతుల యాదగిరి**

**తుర్కపల్లి ,అక్టోబర్ 3 : (వార్త వేదిక సూర్య) :**



అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు నుండి భువనగిరి వరకు నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల యాదగిరి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చిన్నూరి మహేష్, ఆధ్వర్యంలో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జేరిపోతుల యాదగిరి మాట్లాడుతూ అంబేద్కర్ అభయాసం పథకాన్ని అమలుపరచడానికి, ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని, అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, పాలక ప్రభుత్వంపై ఒత్తిడికై అక్టోబర్ 5న అడ్డగూడూరు మండలం నుండి భువనగిరి వరకు జరుగు బైక్ ర్యాలీని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో చిన్నూరి కైలాస్, చిన్నూరి స్వామి, బూసి మహేష్ ,బొల్లారం హరిబాబు, జేరిపోతుల మధు, చిన్నూరి సంతోష్, బొల్లారం హరిబాబు, పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**సంస్థాన్ నారాయణపురం: అక్టోబర్ 03 (వార్త వేదిక సూర్య).**

మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, రైతాంగాన్ని ఆదుకోవాలని బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్షాభావ పరిస్థితుల వల్ల మండలం తీవ్ర పంట నష్టాన్ని ఎదుర్కొంటోందని, నీటి ఎద్దడి వల్ల ఎండిపోతున్న పంటలను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఎకరాల కొద్దీ పంట నష్టపోయిన రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం అందించాలని మరియు వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం స్పందించి మండలంలో కరువు నివారణ చర్యలు చేపట్టాలని, రైతులకు సాగునీరు మరియు ఆర్థిక ఊరట కలిగించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఓటు అప్లై చేసుకోవాలి

**- దబ్బటి శేఖర్**

**చౌటుప్పల్, అక్టోబర్ 3 వార్తా వేదిక సూర్య**

సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాల కంప్లీట్ అయినవారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలి గతంలో చేసిన వారు కూడా మళ్లీ చేయాలని పట్టభద్రులందరికి పత్రికా ప్రకటనలో దబ్బటి శేఖర్ తెలియజేశారు

## ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**30వ వార్డు కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్**

**భువనగిరి టౌన్, అక్టోబర్ 3 ,వార్త వేదిక సూర్య :**

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని 30వ వార్డు పహాడీనగర్ కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్ సూచించారు. శనివారం పహాడీనగర్ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాల్లో వారిని భాగస్వాములను చేస్తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని గర్భిణులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. పోషణ మాసం



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మహిళలతో ప్రతిజ్ఞ చేయించి, సరైన పద్ధతిలో చేతులు శుభ్రం చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు.రెండోసారి కౌన్సిలర్‌గా ఎన్నికైన అనంతరం తొలిసారిగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన లయిక్ అహ్మద్‌ను అంగన్వాడీ సూపర్వైజర్ అన్వర్ ఉన్నిసా బేగం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఈ కార్యకర్తలు ఫౌజియా, రాములమ్మ, అరుణతో పాటు తల్లులు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ కార్యక్రమం

**వలిగొండ: అక్టోబర్ 03 ( వార్తా వేదిక సూర్య ):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన అంగన్ మిలాన్ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఈ కార్యక్రమం మండల ఇంచార్జ్ మందుల లక్ష్మి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే అంగన్వాడీ టీచర్, ఆయా, ఆశా వర్కర్లను శాలువాతో సన్మానించి, వారు అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని, నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసి ఇబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదేవిధంగా పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరమని, అందుకు అంగన్వాడి కేంద్రాల్లో మాత్రమే బలమైన ఆహారం లభిస్తుందని వారు తెలియజేశారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అంగన్వాడి పిల్లల సంరక్షణకు, బాలింతల కోసం పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని , కాబట్టి అందరూ



పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోబీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిన్నం అంజమ్మ, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామనర్స్, జిల్లా నాయకులు బచ్చు శ్రీనివాస్, స్థానిక వార్డు మెంబర్ అరుణ్ గౌడ్ మండల పదాధికారులు నాగరాజు, దయాకర్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు బాలవికాస సంస్థ చేయూత

**- విద్యార్థులకు సైకిల్ల పంపిణీ**

**బొమ్మలరామారం, అక్టోబర్ 3(వార్తా వేదిక సూర్య):** మండలంలోని నాయకుని తండాలో బాలవికాస సంస్థ మరియు దియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు బోయిన్ పల్లి రమేష్ నాయక్, సర్పంచ్ రవీందర్ నాయక్ లు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులు రవాణా సౌకర్యం లేక చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, వారికి సకాలంలో పాఠశాలకు చేరుకునేందుకు ఈ సైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. గ్రామ విద్యా కమిటీ సభ్యులు సైతం ముందుకు వచ్చి తమవంతుగా ఆర్థికంగా సహకరించడం అభినందనీయమన్నారు. ఈ సహాయం విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ నాయక్,ఉపసర్పంచ్ నరసింహ,వార్డు సభ్యులు, వి డి సి అధ్యక్షులు బీమా,స్వామి నాయక్ సభ్యులు ప్రవీణ్,సంధ్య, శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## డాసోస్ బ్రాండ్ అంబాసిడర్‌గా నాగచైతన్య



**హైదరాబాద్:** డాసోస్ క్యాబినెట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా సినీ నటుడు నాగచైతన్య నియమితులయ్యారు. రెండేళ్లపాటు ఆయన సంస్థతో భాగస్వామ్యం కొనసాగనుంది. నాణ్యత, ఆధునిక డిజైన్లకు ప్రాధాన్యమిచ్చే డాసోస్.. మాడ్యులర్ క్యాబినెట్ల నుంచి పూర్తిస్థాయి లగ్జరీ ఇంటీరియర్స్ రంగంలోకి విస్తరిస్తోంది. ఇంటి ఇంటీరియర్స్, కిచెన్లు, వార్డ్‌రోబ్‌లు, ఫర్నిచర్, టర్న్‌కీ ప్రాజెక్టులను అందించనుంది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లో లగ్జరీ ఎక్స్‌పీరియన్స్ స్టూడియోను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ కేంద్రంగా ఆధునిక సాంకేతికత, నాణ్యమైన తయారీతో ప్రత్యేకమైన ఇంటీరియర్ సేవలు అందించడమే లక్ష్యమని సంస్థ తెలిపింది.

## డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**భువనగిరి టౌన్, అక్టోబర్ 3 ,వార్త వేదిక సూర్య**

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కౌన్సిలర్ నాకోటి నగేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ నాకోటి నగేష్ మాట్లాడుతూ 33వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. వార్డులో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి రవికుమార్, డీఈ సాయి లక్ష్మి, ఏఈలు మోహన్, రంజిత్, వార్డు సభ్యులు పద్మారెడ్డి, నారా శివ, శరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషణ మాసం

**మోత్కూరు, అక్టోబర్ 3 ( వార్త వేదిక సూర్య):** గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ టీచర్ ఏ.రేణుక అన్నారు. శనివారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని కొండగడప అంగన్వాడి కేంద్రం 1లో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మంగమ్మ,తల్లులు,గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.



## ఆరేగూడెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**మోత్కూరు, అక్టోబర్ 3 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరేగూడెంలో స్మార్ట్ రేషన్ కార్డులను రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం సోమనర్సయ్య పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు బద్దం నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.












Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**